ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.12.2024 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ రోజు లోక్ సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు.
2. భారత రాజ్యాంగం 75 ఏళ్ల అద్వితీయ ప్రయాణంపై రాజ్యసభలో ఈరోజు ప్రత్యేక చర్చ జరగుతోంది. ఈ చర్చ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఐదు రోజుల దక్షిణాది విడిదిలో భాగంగా ఈ సాయంత్రం హైదరాబాద్ కు చేరుకోనున్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొంటారు.
4. వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలు తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు భద్రతా బలగాలు, ఏజెన్సీలు కలిసికట్టుగా కృషి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులకు సూచించారు.

---------------------------

**ONE NATION ONE ELECTION**

ఈ రోజు లోక్ సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, ఎన్‌సిపి (ఎస్‌పి), సిపిఎం సహా విపక్షాలు వ్యతిరేకించాయి.

వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తమ పార్టీ తిరస్కరిస్తున్నదని, దానిని ప్రవేశపెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. ఈ బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు.

**NSD**

-------------------------

**ONE NATION ONE ELECTION -KIRAN**

ఒకే దేశం ఒకే ఎన్నిక వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది దేశానికి ముఖ్యమైన అంశమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈరోజు న్యూ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఇది ఏ ఒక్క పార్టీ కో లేదా మరే ఇతర వ్యక్తి కోసంమో కాదని, ఇది దేశ ప్రయోజనాల కోసమని అన్నారు. నేడు లోక్‌సభలో ఒకే దేశం ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను ప్రవేశపెట్టనున్న నేరథ్యంలో మంత్రి మాట్లాడుతూ, దేశానికి ప్రజలకు సేవ చేయడానికే ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

**------------ బైట్-------------------**

**NSD**

------------------------------

**RS - PM**

భారత రాజ్యాంగం 75 ఏళ్ల అద్వితీయ ప్రయాణంపై రాజ్యసభలో ఈరోజు ప్రత్యేక చర్చ జరగనుంది. రాజ్యసభలో జరిగే చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు. రెండు రోజుల ప్రత్యేక చర్చ నిన్న రాజ్యసభలో ప్రారంభమైంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్చను ప్రారంభిస్తూ.. రాజ్యాంగ సభలోని 15 మంది మహిళా సభ్యులను ప్రధానంగా ప్రస్తావిస్తూ.. రాజ్యాంగ సభ సభ్యులందరికి నివాళులర్పించారు. ఈ పవిత్ర రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదర్శాలను నిలబెట్టడానికి నిబద్ధతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భావ ప్రకటనా, స్వేచ్ఛ, రాజ్యాంగ పరిరక్షణ అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతిపక్షాలను విమర్శించారు.

**NSD**

---------------------------------

**REV. PM-JAIPUR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రాజస్తాన్ జైపూర్ లో దాదాపు 46 వేల 300 కోట్ల రూపాయల విలువైన ఇంధనం, రోడ్డు, రైల్వే, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులతో పాటు కొందరు కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. నవనేర బ్యారేజ్, స్మార్ట్ ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్, అసెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రాజెక్ట్ లు, విద్యుదీకరించిన భిల్డీ-జోధ్‌పూర్-దేగానా-రతన్‌గఢ్ రైల్వే సెక్షన్, ఢిల్లీ-వడోదర గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్ ప్రాజెక్ట్ ప్యాకేజీ 12లను ప్రారంభిస్తారు. 9,400 కోట్ల రూపాయల వ్యయంతో రామ్‌గఢ్ బ్యారేజీ & మహల్‌పూర్ బ్యారేజీ నిర్మాణ

పనులతో సహా చంబల్ నదిపై మార్గం ద్వారా నీటిని నవ్‌నేరా బ్యారేజీ నుండి బిసల్‌పూర్ డ్యామ్, ఇసర్దా డ్యామ్‌లకు తరలించే పనులకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. 2000 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పార్క్ కు, 1000 మెగావాట్ల సోలార్ పార్కుల రెండు దశల పనుల అభివృద్ధికి, మరికొన్ని తాగునీటి ప్రాజెక్టులకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. లుని-సమ్దారి-భిల్డి, అజ్మీర్-చందేరియా, జైపూర్-సవాయి మాధోపూర్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుల పనులకు కూడా శంకుస్థాపన చేస్తారు.

**NSD**

-------------------------------

**PM-TULSI GOWDA**

కర్నాటకకు చెందిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మ అవార్డు గ్రహీత తులసి గౌడ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతిని పెంపొందించడం, వేలాది మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆమె చేసిన కృషి మన గ్రహాన్ని రక్షించడానికి తరతరాలకు స్ఫూర్తినిస్తూ మార్గదర్శక కాంతిగా నిలుస్తుందని మోదీ అన్నారు.

**NSD**

----------------------------

**REV. PREZ- TELANGANA AND AP**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల దక్షిణాది పర్యటనలో భాగంగా ఈరోజు సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్నారు. రాష్ట్రపతి ఇవాళ సాయంత్రం హకీంపేట

విమానాశ్రయంకు చేరుకుని, రోడ్డు మార్గం ద్వారా సికింద్రాబాద్‌లోని బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. ఇక్కడి నుంచి ఈ నెల 21 వరకు రాష్ట్రపతి కార్యకలాపాలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి పర్యటన, విడిది కోసం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలోని అత్యున్నత పదవికి ఎన్నికైన తర్వాత దక్షిణాది పర్యటన కోసం మూడోసారి హైదరాబాద్‌కు వస్తున్నారు. రాష్ట్రపతి ముర్ము ఎల్లుండి సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ CDM లో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొని ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేస్తారు. రాష్ట్రపతి తన పర్యటన సందర్భంగా రాష్ట్రపతి నిలయంలో చేపట్టే పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడా చేస్తారు. అంతేకాకుండా, రాష్ట్రపతి తన దక్షిణాది విడిదిలో భాగంగా ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, కళాకారులు వివిధ వర్గాల నాయకులను కలుస్తారు. రాష్ట్రపతి తమ ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా గుంటూరు జిల్లా అమరావతి సమీపంలోని AIIMS మంగళగిరిలో జరిగే స్నాతకోత్సవానికి హాజరవుతారు.

**NSD**

-------------------------------

**SHAH-LWE REVIEW**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వామపక్ష తీవ్రవాదంపై నిన్న రాయ్‌పూర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, 2026 మార్చి నాటికి వామపక్ష రాష్ట్రాల్లో తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు భద్రతా బలగాలు, ఏజెన్సీలు కలిసికట్టుగా కృషి చేయాలని హోం మంత్రి సూచించారు. గత ఏడాది కాలంగా

భద్రతా బలగాల కృషి కారణంగా నక్సల్స్ ప్రాబల్యం తగ్గిపోయిందని అన్నారు. మార్చి 2026 లోపు నక్సలిజాన్ని నిర్మూలించడానికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA) కీలక పాత్ర పోషించగలదని అన్నారు. ఛత్తీస్ ఘడ్ లో రెండు రోజుల పర్యటనలో భాగంగా నిన్న రెండో రోజు కేంద్ర హోంమంత్రి బీజాపూర్ జిల్లాలోని గుండం ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ వద్ద బలగాల సంసిద్ధతను సమీక్షించారు.

**NSD**

**---------------------------------------**

**IMD-WEATHER**

మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌తో సహా ఉత్తరాది రాష్ట్రాలలో ఈరోజు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. ఈ పరిస్థితులు రానున్న 2-3 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని తెలింపింది.. అలాగే రాబోయే 2 రోజుల పాటు సిక్కిం, అస్సాం,  మేఘాలయతో సహా దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో రాత్రి , ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని వాతావారన శాధ తెలియజేసింది. ఈరోజు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో ఈ రోజు రాత్రి పొగమంచుతో కమ్ముకునే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

**---------------------------------**

**JITENDRA SINGH-SHRI**

ఆధునిక సాంకేతికతతో సంప్రదాయ విజ్ఞానం మేళవించడం వల్ల భారత్‌కు ఇతరులకన్నా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో విజ్ఞానం, వారసత్వ పరిశోదన కార్యక్రమం (ఎస్‌హెచ్‌ఆర్‌ఐ) ఐదేళ్ల వేడుకల సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. సాంప్రదాయ విజ్ఞాన డిజిటల్ గ్రంధాలయం కార్యక్రమం కింద సాంప్రదాయ విజ్ఞానాన్ని డిజిటలైజ్ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా గుర్తించారు, ఇది దుర్వినియోగం కాకుండా రక్షణ కల్పిస్తూ ప్రపంచ పరిశోధనలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. జీవనోపాధి అవకాశాలతో, ముఖ్యంగా సాంప్రదాయ హస్తకళలు, నైపుణ్యాల ద్వారా శాస్త్రీయ ఆవిష్కరణలను ఏకీకృతం చేయవలసిన అవసరాన్ని కూడా జితేంద్ర సింగ్ వివరించారు.

**NSD**

**------------------------------**

**DAY CRICKET - IND VS AUS**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా మూడవ క్రికెట్ టెస్ట్ లో, బ్రిస్బేన్‌లోని గబ్బాలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్ లో తమ మొదటి ఇన్నింగ్స్‌లో కడపటి వార్తలు అందే సమయానికి 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఈ ఉదయం నాలుగో రోజు 4 వికెట్లకు 51 పరుగుల వద్ద భారత్ తమ ఇన్నింగ్స్‌ను పునఃప్రారంభించింది 84 పరుగుల వద్ద KL రాహుల్‌ని  నాథన్ లియాన్ అవుట్ చేయడం ద్వారా మ్యాచ్‌లో తన మొదటి వికెట్‌ను కైవసం చేసుకున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ  కేవలం 10 పరుగులు మాత్రమే  చేసి ఔటయ్యాడు. నిన్న

ఆస్ట్రేలియా తన తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌటైంది. భారత్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీయగా, మహ్మద్ సిరాజ్ 2, నితీష్ రెడ్డి, ఆకాశ్‌దీప్‌లు చెరో వికెట్ తీశారు.

**NSD**

-----------------------------------

**TRIPTI** **MP-I**
**17.12.24**
**REV. PREZ- TELANGANA AND AP**

President Droupadi Murmu will be reaching Hyderabad this evening on a five-day southern sojourn to Telangana and Andhra Pradesh. The President will reach the Air Force Station Hakimpet this evening. She will reach the Rashtrapati Nilayam at Bolarum in Secunderabad by road. The President’s office will function from the Nilayam till 21st of this month. Our Correspondent reports, the Telangana state Government has made elaborate arrangements for the President’s visit and stay.

President Droupadi Murmu is visiting Hyderabad for the third time for a southern sojourn after being elected to the highest office of the country. The President of India stays at least once a year in Rashtrapati Nilayam at Bollarum and conducts official business from here. The building of the Rashtrapati Nilayam was constructed in 1860 as the country house of the British Resident at Secunderabad and it became the President's retreat after Hyderabad State's accession to India in 1948. The First President Babu Rajendra Prasad had stayed at Bollarum in 1955 and since then, every President visited Hyderabad for southern sojourn at least for a few days every year. During her week-long visit to Rashtrapati Nilayam this time, President Murmu will award President’s colours to the College of Defence Management, known as CDM at Secunderabad on Friday. The President will also inaugurate and lay foundation stones to several initiatives taken at the Nilayam during her visit. Besides, the president will meet public representatives, eminent people, artists and leaders of various communities during her southern sojourn. Lakshmi, Akashvani News, Hyderabad.

During her Andhra Pradesh visit, the President will attend the convocation ceremony of AIIMS Mangalagiri near Amaravathi in Guntur District. Forty-nine (49) undergraduate graduate students and four (04) post doctoral students will receive the course completion certificates. President's Gold Medal for academic excellence will also be presented at the ceremony. Established in 2018, AIIMS Mangalagiri has 39 speciality departments and catered to about 21 lakh people in the last six years.

**<><><> SUMIT/ SRI SAI VEMPATI/VIJAYWADA/ LAKSHMI/HYDERABAD/ MAIL/ 0718**

**TRIPTI MP-I**

**17.12.2024**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast Cold wave to severe cold wave conditions in the northern states including Madhya Pradesh and East Rajasthan today. Cold wave conditions in these regions is likely to continue for the next 2-3 days. Also, dense fog conditions are likely in northern and eastern parts of country including Sikkim, Assam and Meghalaya during night and morning hours for next 2 days. The Weather agency also forecast heavy rainfall with thunderstorm and lightning in Tamil Nadu, Puducherry, Karaikal, Coastal Andhra Pradesh, and Rayalaseema today.

In Delhi-NCR, cold wave is expected today along with smog and shallow to moderate fog in the morning and night hours.

**<><><>PRIYA/0634**

**TRIPTI MP-I 17.12.24**

**RS - PM**

The Rajya Sabha will today resume the special discussion on the glorious journey of 75 years of the Constitution of India. Prime Minister Narendra Modi is scheduled to respond to the debate in the Upper House today. The two-day special debate began in the Upper House yesterday. Initiating the discussion, Union Finance Minister Nirmala Sitharaman paid tribute to the members of the Constituent Assembly, with special recognition to its 15 women members. Mrs Sitharaman said, it is time to reaffirm commitment to build India that will uphold the spirit enshrined in this sacred document. The Minister also targetted the opposition on the

issues of freedom of expression and protecting the Constitution. She alleged that Congress brazenly kept amending the Constitution to help a family and protect those in power instead of strengthening democracy.

Participating in the discussion, Leader of Opposition in the House, Mallikarjun Kharge accused the government of undermining the Constitution. He said, it is the Congress which has given Universal adult franchise rights to the people to vote.

**PARLIAMENT TEAM/0641**

**TRIPTI::ANJALI MP-I 17.12.24**

**REV. PM-JAIPUR**

Prime Minister Narendra Modi will participate in a programme in Jaipur today to mark the completion of one year of the current Government of Rajasthan. He will inaugurate and lay the foundation stone of 24 projects related to Energy, Road, Railways and Water worth **over 46 thousand 300 crore rupees**. He will also address a public meeting on the occasion. Chief Ministers of Rajasthan and Madhya Pradesh and some Union Ministers will also be present in the function.

The projects being inaugurated during the event include Navnera Barrage, Smart Electricity Transmission Network and Asset Management System projects, Railway electrification of Bhildi- Jodhpur-Degana-Ratangarh section and Package 12 of Delhi-Vadodara Green Field Alignment project. Prime Minister is going to lay the foundation stone for construction work of Ramgarh Barrage & Mahalpur Barrage and system for transfer of water from Navnera Barrage to Bisalpur Dam and Isarda Dam through aqueduct on Chambal River at a cost of over Rs 9,400 crores. The Prime Minister will also lay the foundation stone of development of one 2000 MW solar park & two phases of 1000 MW solar parks in Poogal and some important drinking water projects. Foundation stone will be laid for works related to Luni-Samdari-Bhildi, Ajmer- Chanderiya and Jaipur- Sawai Madhopur railway Line doubling projects. - JITENDRA DWIVEDI, AKASHWANI NEWS, JAIPUR .

**<><><>JITENDRA DWIVEDI,JAIPUR,MAIL,0505**

**TRIPTI::ANJALI MP-I 17.12.24**

**SHAH-LWE REVIEW**

Union Home Minister Amit Shah chaired a review meeting in Raipur to assess the situation of Left Wing Extremism in Chhattisgarh last evening.

During the meeting, the Home Minister asked all forces and agencies to make joint efforts for complete elimination of Left Wing Extremism by March 2026. He said, during the last one year, the Naxals have suffered maximum damage due to our security forces and called it a huge success. Mr Shah however said, a lot is yet to be done to eliminate Naxalism before March 2026 and the National Investigation Agency (NIA) will play a very important role in this effort. On the second day of his two day visit to the state yesterday, the Union Home Minister reviewed the operational preparedness of the forces at Gundam forward operating base in Bijapur district. **<><>VIKALP SHUKLA / RAIPUR/ MAIL/ 0629**

**PR** **DP-I**

**17.12.24**

**PM-TULSI GOWDA**

Prime Minister Narendra Modi today expressed grief over the passing of renowned environmentalist and Padma Awardee Tulsi Gowda from Karnataka. In a social media post, Mr. Modi said that she dedicated her life to nurturing nature, planting thousands of saplings, and conserving the environment. He added that her work will continue to inspire and remain a guiding light for generations to protect our planet.

**<><><>SUMIT/AMAN/1025HRS**

**PR:: HC** **DP-II**

**17.12.2024**

**DAY CRICKET - IND VS AUS (RESUMED)**

In the third cricket test of the Border-Gavaskar trophy, India were______ for____in their first innings against Australia, at the Gabba in Brisbane, when the reports last came in.The team still needs ___ more runs to avoid the follow-on.

On day four this morning, India resumed their innings at the overnight score of 51 for 4. Nathan Lyon claimed his first wicket of the match, dismissing KL Rahul for 84. India captain Rohit Sharma was also dismissed after adding just 10 runs to the total.

Yesterday, Australia were all out for 445 in their first innings. For India, Jasprit Bumrah took 6 wickets, Mohammed Siraj bagged 2, while Nitish Reddy and Akashdeep took 1 wicket each.

**MAYUR/NET/1114**

**PR:: HC DPP**

**17.12.24**

**OPPOSITION-ONE NATION**

Opposition parties including Congress, Samajwadi Party, NCP (SP) and CPI(M) have opposed the introduction of bills related to One Nation One Election in the Lok Sabha today.

Congress General Secretary Jairam Ramesh said his party rejects the One Nation, One Election bill and they will oppose its introduction. He also demanded that bills should be referred to the Joint Parliamentary Committee (JPC). He said, Congress believes that these bills goes against the basic structure of the constitution.

**(S/B- Jairam Ramesh)**

Talking to media outside the Parliament, Samajwadi Party MP Dharmendra Yadav echoed similar concerns, saying that these bills are unconstitutional and undermine the voices of States.

**(S/B- Dharmendra Yadav)**

NCP (SP) MP Supriya Sule called for the Joint Parliamentary Committee to scrutinize the Bills , stressing the need for elaborate discussions on the legislation with all parties.

**(S/B- Supriya Sule)**

CPI (M) MP Jhon Brittas said that One Nation One Election Bill is against the federal principles and his party will strongly oppose it.

**<><> Parliament Team/MAIL/ 1145 HRS**

**PR:: HC DPP**

**17.12.24**

**DAY ONE NATION ONE ELECTION**

Parliamentary Affairs Minister Kiren Rijiju has termed the One Nation, One Election an important issue for the nation. Talking to media in New Delhi today, Mr. Rijiju said, it is not for any party or any other individual, it is for the benefit of the country. Ahead of the introduction of bills related to

One Nation, One Election in the Lok Sabha today, the Minister said, the elections are held in the country to serve the nation and the people.

**(S/B- Kiren)**

On criticism of opposition parties on the Bills, Mr. Rijiju said, when India got independence simultaneous elections were held in the country for two decades. He accused Congress of misusing Article 356 which led to separate elections for Parliament and State assemblies. <><><>

**Parliament Team/MAIL/ 1116 HRS**